యజ్ఞ మండపంలో స్వామి వారికి పూజలు చేస్తున్న అర్చకులు, వేదపండితులు

ఆలయంలో స్వామి వారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

వైభవంగా హనుమాన్ జయంతి

- కాషాయమయమైన కొండగట్టు
- అంజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు
- తరలివచ్చిన లక్షకు పైగా దీక్షాపరులు
- మాల విరమణ చేసి స్వామి వారికి మొక్కులు చెల్లింపు

భక్తులతో కిటకిటలాడుతన్న అంజన్న ఆలయ ప్రాంగణం

మల్యాల, జూన్ 1: రామ లక్ష్మణ జానకీ.. జై బోలో హనుమాన్‌కీ.., శ్రీ రామ జయ రామ, జయ జయ రామ అంటూ రామ నామస్మరణతో కొండగట్టు మార్మోగింది. హనుమాన్ పెద్ద జయంతిని పురస్కరించుకొని అంజన్న ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం సాయంత్రం వరకు సుమారు లక్షా ఇరవై వేల మంది భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో భక్తుల రద్దీ ఉన్నందున ఆర్జిత సేవలను ఈనెల 2వ తేదీ వరకు రద్దు చేశారు. 3 నుంచి తిరిగి ప్రారంభించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

స్వామి వారికి ప్రత్యేక పూజలు

ఆలయంలో అర్చకులు ఉదయం 3 గంటలకు స్వామి వారి ఉత్సవ మూర్తులకు తిరుమంజనం, ద్రావిడ పారాయణం చేసి చందనాలంకరణ చేశారు. అనంతరం స్వామి వారికి బాలభోగం, గిన్నె తీర్థం అందజేశారు. ఉదయం 10 గంటలకు తులసీ అర్చన చేసిన అనంతరం మంగళవాయిద్యాలతో అర్చకులు పుష్కరిణి నుంచి బిందెలతో నీరు తెచ్చి స్వామి వారి మూల విరాట్టుకు అభిషేకం, పంచామృత క్షీరాభిషేకం, సహస్రనాగవల్లి అర్చన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పట్టు వస్త్రాలతో మెరిసిన అంజన్న

హనుమాన్ పెద్ద జయంతికి భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పించగా, స్వామి వారి మూలవిరాట్టును అలంకరించారు. జయంతిని పురస్కరించుకొని లక్ష తమలపాకులతో పాటూ ఓ భక్తుడు సమర్పించిన 11 రకాల పండ్లతో సుందరంగా అలంకరించారు. యాగశాలలో వేదపండితులు, అర్చకులు త్రైయాహ్నిక త్రికుండాత్మక యజ్ఞాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతి చేశారు. యాగశాలలో ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తికి మంగళ స్నానం చేయించి, పట్టు వస్త్రాలతో అలంకరించారు. అనంతరం స్వామి వారికి ఊయల సేవ చేశారు. ఉత్సవ మూర్తులను యాగశాల నుంచి ఆలయంలోకి తీసుకువచ్చి మంత్ర పుష్పం, మహానివేదన చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామి వారికి ఆరాధన నిర్వహించారు. అమ్మ వారికి కుంకుమార్చన చేసి ఓడిబియ్యం సమర్పించి, ఆలయంలో సహస్రదీపాలు వెలిగించారు. స్వామి వారిని గరుడవాహనంపై ఆలయ వీధుల గుండా ఊరేగించారు. అనంతరం కంకణోద్వాసన కార్యక్రమాన్ని నిర్వహించి స్వామి వార్లకు మంత్రపుష్పం, మహానివేదన సమర్పించారు.

తరలివచ్చిన దీక్షాపరులు

శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం రాత్రి వరకు సుమారు లక్షా ఇరవై వేలకుపైగా దీక్షాపరులు తరలివచ్చి మాల విరమణ చేశారు. అనంతరం భక్తులు తలనీలాలు సమర్పించి, పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించారు. స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జేఎన్‌టీయూ నుంచి బొజ్జపోతన వరకు ఏర్పాటు చేసిన మూడు వాహన పార్కింగ్ స్థలాలు, గుట్ట కింద గల వాహన పార్కింగ్ స్థలం శనివారం రాత్రి వరకే భక్తుల వాహనాలతో పూర్తిగా నిండిపోయాయి.

పోలీసుల బందోబస్తు

జగిత్యాల ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ వినోద్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్ నేతృత్వంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో 113 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, కంట్రోల్ రూంకు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడూ పర్యవేక్షించారు. మల్యాల సీఐ నీలం రవి, మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి ఎస్ఐలు అబ్దుల్ రహీం, కుమారస్వామి, సందీప్, రామకృష్ణ సిబ్బందితో కలిసి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఆలయ పర్యవేక్షకుడు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

అంజన్న ఆలయంలో పూజలు చేస్తున్న విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రామాయణం, చిరుతల రామాయణం, చిందు యక్షగానం, గీతాలాపన, చిన్నారుల సంప్రదాయ నృత్య రూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కొండగట్టుకు చేరుకున్న దీక్షాపరులు సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తూ సేదతీరారు.

నిరంతరాయంగా టికెట్, ప్రసాద విక్రయ కౌంటర్లు

గుట్టపై బస్టాండ్ వద్ద గల 20 గదుల ధర్మశాల, టికెట్, ప్రసాద విక్రయ కేంద్రాలు నిరంతరాయంగా నడవడం, సమాచారాన్ని మైక్‌ల ద్వారా ఎప్పటికప్పుడు చేరవేయడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. ఉత్సవాల ప్రత్యేకాధికారులు రామకృష్ణ, వినోద్‌రెడ్డి, ఆలయ ఈవో ఆకునూరి చంద్రశేఖర్, ఏఈవో వైరాగ్యం అంజయ్య, సూపరింటెండెంట్ సునీల్, నీల చంద్రశేఖర్, ఆలయ ఏఈ లక్ష్మణ్‌రావు, సీనియర్ అసిస్టెంట్లు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, ధర్మేందర్, రాజేందర్‌రెడ్డి, ఉమా మహేశ్వర్ రావుతో పాటు ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. గుట్ట మీద, గుట్ట కింద మల్యాల పీహెచ్‌సీ సిబ్బంది మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలందించారు.

స్వామి వారిని దర్శించుకున్న విప్, ఎమ్మెల్యేలు

స్వామి వారిని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పెద్దపల్లి, చొప్పదండి ఎమ్మెల్యేలు విజయరమణారావు, మేడిపల్లి సత్యం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు కఫీందర్, ప్రధాన అర్చకులు జితేంద్రప్రసాద్, రంగన్న, రామకృష్ణ, ఉప ప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు

కరీంనగర్‌కు చెందిన ప్రకాశ్ గంజ్ ఫ్రెండ్స్ (వరసిద్ధి వినాయక సేవాసమితి) ఆధ్వర్యంలో దీక్షాపరులకు, భక్తులకు అల్పాహారంతో పాటు అన్న ప్రసాదం అందజేశారు. అలాగే, పలు స్వచ్ఛంద, యాజమాన్య సంస్థలు చలివేంద్రాలు, అన్నదానం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు.

జిల్లాలోని ఆలయాల్లో...

సారంగాపూర్/పెగడపల్లి/గొల్లపల్లి/మల్లాపూర్/ మెట్‌పల్లి రూరల్/కోరుట్ల రూరల్/ఇబ్రహీంపట్నం, జూన్ 1: సారంగాపూర్, బీర్‌పూర్, గొల్లపల్లి, పెగడపల్లి, మల్లాపూర్, మెట్‌పల్లి, కోరుట్ల, ఇబ్రహీంపట్నం మండలాల్లోని హనుమాన్ ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జయంత్యుత్సవాల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఆలయ ఈవో చంద్రశేఖర్

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రజాస్వామ్యబద్ధంగా మున్నూరు కాపు సంఘం ఎన్నిక

ధ్రువీకరణ పత్రాన్ని జిల్లా అధ్యక్షుడికి అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు

జగిత్యాల, జూన్ 1: హైదరాబాద్‌లోని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు జగిత్యాల జిల్లాలోని సంఘం మండల అధ్యక్షులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక రాష్ట్ర కార్యవర్గం అనుమతితో ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 9న జిల్లా కేంద్రంలోని బీఎల్‌ఎన్ గార్డెన్‌లో జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఉంటుందని, జిల్లాలోని మున్నూరు కాపు కులస్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్, మహాసభ ఉపాధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, మణికొండ రమేశ్, కార్యదర్శి కొంతం సురేశ్ బాబు, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, సిరిగిరి పవన్, గోపాల్, అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ, అత్తినేని నారాయణరెడ్డి, రాచకొండ శ్రీరాములు, భీమ సంతోష్, లైసెట్టి వెంకట్, జంగిలి కృష్ణానంద రెడ్డి, కుసరి అనిల్, తాడెపు రమణ, గంగం రాజారెడ్డి, పుప్పాల గంగాధర్, బాదినేని లక్ష్మీనారాయణ, బండారి విజయ్, సుధాకర్, మల్లేశం, గంగాధర్, శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

1.45 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరణ

కథలాపూర్, జూన్ 1: కథలాపూర్ మండలం భూషణరావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా 1.45 లక్షల క్వింటాళ్ల ధాన్యం సేకరించినట్లు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి శనివారం తెలిపారు. సహకార సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూషణరావుపేటలో 18,175 క్వింటాళ్లు, దుంపేటలో 13,196 క్వింటాళ్లు, ఇప్పపెల్లిలో 11,426 క్వింటాళ్లు, కలికోటలో 14,994 క్వింటాళ్లు, పోసానిపేటలో 13,174 క్వింటాళ్లు, దూలూర్‌లో 7,282 క్వింటాళ్లు, అంబారిపేటలో రూ. 10,751 క్వింటాళ్లు, పెగ్గెర్లలో 9,252 క్వింటాళ్లు, కథలాపూర్‌లో 14,718 క్వింటాళ్లు, చింతకుంటలో 16,836 క్వింటాళ్లు, రాజారాం తండాలో 4,675 క్వింటాళ్లు, ఊట్‌పల్లిలో 11,060 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

రాయికల్, జూన్ 1: కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన అంబల్ల ప్రతాపరెడ్డి గడ్డివాము ఇటీవల దగ్ధమైంది. కాగా, శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెళ్లి నష్టం వివరాలు ప్రతాపరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వడ్డేలింగాపూర్ గ్రామానికి చెందిన అనుపురం హరీశ్ గౌడ్ తాడిచెట్టుపై నుంచి పడి మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే రాయికల్ మాజీ ఎంపీటీసీ సులోచన-రాజేశం తండ్రి ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వెల్గటూర్‌లో దొంగల బీభత్సం

వెల్గటూర్, జూన్ 1: వెల్గటూర్‌లో శుక్రవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన గుమ్ముల నరేశ్, రాజు, జోగం చిలుకలయ్య ఇండ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 5 తులాల బంగారం, 10 తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. కరీంనగర్-రాయపట్నం రోడ్డును ఆనుకొని ఉన్న హీరో హోండా షోరూం షెట్టర్ తాళాలు పగలగొట్టి బీరువాలోని వస్తువులను చిందర వందరగా పడేశారు. సీసీ కెమెరాలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను ఎత్తుకెళ్లారు. శివ అనే వ్యక్తి తన ఇంటి ఎదుట బైక్‌ను పార్కింగ్ చేయగా ఎత్తుకెళ్లి పంట పొలాల్లో వదిలేసి వెళ్లారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

మెట్‌పల్లి, జూన్ 1: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీబీ మహర్షి సూచించారు. పట్టణంలోని మినీ స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వీబీ మహర్షి మాట్లాడుతూ, క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి, జ్ఞానోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్, రాందాస్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

బాధిత కుటుంబానికి పరామర్శ

జగిత్యాల, జూన్ 1: రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు అనుపురం హరీశ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపైనుంచి పడి మృతిచెందాడు. కాగా, జగిత్యాల ఏరియా దవాఖానలో బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు

కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, జూన్ 1: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ ఎంట్రెన్స్ కోసం కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు సంయుక్తంగా నిర్వహించే ఆన్‌లైన్ రాష్ట్ర స్థాయి ఉచిత కోచింగ్‌కు సంబంధించిన కరపత్రాన్ని శనివారం అధ్యాపకులు ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ నీలి వాసవి, పీజీ ఎంట్రెన్స్ కోచింగ్ కన్వీనర్ బూర్ల నరేశ్, అధ్యాపకులు సుఖప్రద దేవి, నీరజ, మల్లికార్జున్, నాగరాజు, విజేత, రాజశేఖర్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కొడిమ్యాల, జూన్ 1: మండలంలోని డబ్బుతిమ్మాయిపల్లిలో ఒడ్నాల మల్లవ్వ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబానికి శనివారం గ్రామానికి చెందిన ఏలేటి కమలాకర్‌రెడ్డి రూ. 10 వేల నగదు అందజేశారు.

నగదు అందజేత

కథలాపూర్, జూన్ 1: మండలంలోని భూషణరావుపేట గ్రామానికి చెందిన అంబటి ద్యావతి లింగం అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ముస్కు రాము రూ. 15 వేలు పంపించాడు. అతని మిత్రులు నగదును శనివారం లింగం వెళ్లి ఇంటికి వెళ్లి అందజేశారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

కొడిమ్యాల, జూన్ 1: మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఆవరణలో గల ఎస్‌బీఐలో శనివారం మంటలు వ్యాపించాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన ఏసీ నుంచి ఉదయం మంటలు చెలరేగాయి. దీంతో ఖాతాదారులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వెంటనే సిబ్బంది కరెంట్ మేన్ స్విచ్ ఆఫ్ చేసి మంటలు ఆర్పివేశారు. ఈ విషయమై బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌ను అడుగగా షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయని, ఎలాంటి ప్రమాదం జరుగలేదన్నారు.

కిరాయి డబ్బులు అడిగితే చితకబాదారు..

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 1 : కారు కిరాయి డబ్బులు ఇవ్వాలని అడిగినందుకు ఓ యువకుడిని కిడ్నాప్ చేసి చితకబాదిన ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలో వెలుగుచూసింది. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు టౌన్ సీఐ వేణుగోపాల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన నక్క అజయ్ కారును సురేశ్ కిరాయికి తీసుకున్నాడు. దానికి సంబంధించిన డబ్బులు ఇవ్వాలని అడిగితే సురేశ్ ఇవ్వకుండా తప్పించుకు తిరిగాడు. కాగా, గత నెల 5న అజయ్‌కి సురేశ్ ఫోన్ చేసి కిరాయి డబ్బులు ఇస్తానని చెప్పి జిల్లా కేంద్రంలోని ఓ హాస్పిటల్ దగ్గరలో ఉండమని చెప్పాడు. నంబర్ లేని తెలుపు రంగు గల కారులో సురేశ్‌తోపాటు సునీల్, శ్రీకాంత్, రాకేశ్, మంత్రి విజయ్ అనే వ్యక్తులు వచ్చి అజయ్‌కి డబ్బులు ఇస్తానని చెప్పి బలవంతంగా కారులో ఎక్కించుకున్నారు. పలు ప్రాంతాలకు తీసుకెళ్లి, వారందరూ అజయ్‌ని చేతులతో కొట్టి, చంపుతామని బెదిరించారు. తర్వాత పెగడపల్లి మండలం లింగాపూర్‌లోని ఓ మామిడి తోటలోకి తీసుకెళ్లి సునీల్, నవీన్ చేతులతో అజయ్‌ని కొట్టి బెదిరించారు. తర్వాత అతని ఫోన్ నుంచి ఫోన్‌పే ద్వారా రూ.46 వేలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. అదే రోజు రాత్రి అజయ్‌ని జగిత్యాలలో వదిలి, ఈ విషయం ఎవరికైనా చెబితే మీ కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించారు. ఈ విషయమై జగిత్యాల టౌన్ పోలీసులకు అజయ్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. తర్వాత నిందితుల కోసం గాలిస్తుండగా సురేశ్, సునీల్, సాగర్, నవీన్ వారిని చూసి పారిపోతుండగా పట్టుకుని అరెస్టు చేశారు. కేసులో మిగతా వారిని త్వరలో అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

మేడిపల్లి, జూన్ 1: భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పస్తం రాజం ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబానికి విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను స్థానిక నాయకుల చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జంబి హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, జూన్ 1: జిల్లా కేంద్రంలోని జంబి హనుమాన్ ఆలయంలో శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి- అహల్యా దేవి దంపతులు పూజలు చేశారు. ఆయన వెంట కుమారుడు తాటిపర్తి రామచంద్రా రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శంకర్, నాయకులు సీపెల్లి రవీందర్, మొగిలి గంగాధర్, తదితరులున్నారు.

దీక్షాపరులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

కొడిమ్యాల, జూన్ 1: మండలంలోని దొంగలమర్రి స్టేజీ వద్ద సోమవారం హనుమాన్ పెద్ద జయంతిని పురస్కరించుకొని దీక్షాపరులకు కొడిమ్యాల గ్రామానికి చెందిన ముస్లిం యువకులు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎండీ సుల్తాన్, అజార్, ఆసీఫ్, సుల్తాన్, రిజ్వాన్, అజిజ్‌ఖాన్, అజార్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి

మేడిపల్లి, జూన్ 1: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం రాత్రి భీమారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ తీశారు. తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఎంపీటీసీ పల్లి అర్జున్, నాయకులు ఆనంద్‌కుమార్, రఘు, మధుకర్‌రావు, శ్రీనివాస్, రాజేందర్, రాకేశ్‌రావు, రాజబోస్, నజీర్, శేఖర్, స్వామి, నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కార్యవర్గం

పెగడపల్లి, జూన్ 1: ఏడుమోటలపల్లిలో మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిలివేరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఆకుల లచ్చయ్య, కోశాధికారిగా మంద కనకయ్య, కార్యదర్శిగా సాయింద్ల లచ్చయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కోరుట్ల, మే 1: కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన గడ్డం సాయి కృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ మారుతి బాపూజీ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు సాయికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

మండల సమావేశం వాయిదా

గొల్లపల్లి, జూన్ 1: గొల్లపల్లి మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉదయం సమావేశం నిర్వహించగా, నలుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరు కావడంతో వాయిదా వేసినట్లు ఎంపీపీ శంకరయ్య తెలిపారు.

ఆరోపణలు చేయడం సరికాదు

మెట్‌పల్లి, జూన్ 1: బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తనపై ఆరోపణలు చేయడం సరికాదని మెట్‌పల్లి మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎండీ శాఖీర్ సిద్ధిఖీ పేర్కొన్నారు. మసీదుకు సంబంధించిన డబ్బులు ఖాజామొహినొద్దీన్ అనే వ్యక్తి సొంతానికి వాడుకున్నాడని, వాటిని తిరిగి వసూలు చేయించినందుకు తనపై ఆరోపణలు చేస్తున్నాడని తెలిపారు.

ఇసుక డంప్ పట్టివేత

మల్లాపూర్, జూన్ 1: మండలంలోని వాల్గొండ గ్రామ శివారులో నిల్వ ఉన్న పది ట్రిప్పుల ఇసుకను శనివారం రెవెన్యూ అధికారులు పట్టుకొని సీజ్ చేశారు. ఇసుకను ఈనెల 3న బహిరంగ వేలం వేయనున్నట్లు ఆర్ఐ సురేశ్‌కుమార్ తెలిపారు.

విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ధర్మపురి: ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏఈవో

రాయికల్/ధర్మపురి, జూన్ 1: రాయికల్, ధర్మపురి పట్టణాల్లోని విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో శనివారం రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. దుకాణాల్లో నిల్వ ఉన్న ఎరువులు, విత్తనాలతో పాటు స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, వ్యవసాయాధికారులు ముక్తేశ్వర్, గంగలక్ష్మి, పోలీసులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

మల్లాపూర్, జూన్ 1: సాతారం గ్రామంలోని పూర్వ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ పురోహితుడు శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమపూజ, హోమం, అభిషేకం, రథోత్సవం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ వేడుకల్లో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌బాయికి నివాళి

వెల్గటూర్, జూన్ 1: కప్పరావుపేట గ్రామానికి చెందిన గండ్ర ఆనంద్‌బాయి (90) శనివారం మృతి చెందింది. ఆమె పార్థివ దేహాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సందర్శించి, నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు చల్లూరి రాంచందర్‌గౌడ్, గండ్ర నర్సింగరావు, పెద్దూరి భరత్ కుమార్, జూపాక కుమార్, మూగల సత్యం, కొప్పుల సురేశ్, కొత్త హరీశ్, బద్రి సత్యం, గాజుల భానేశ్, అనీఫ్ తదితరులున్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తి

పెగడపల్లి, జూన్ 1: మండలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 31 కేంద్రాల ద్వారా 3.34 లక్షల క్వింటాళ్లు, పెగడపల్లి సహ